**RAJIV GANDHI UNIVERSITY OF KNOWLEDGE TECHNOLOGIES**

(A.P Government Act 18 of 2008)

# PUBLIC RELATIONS OFFICE

**Room No: 79, I-3, Administrative Block**

APIIIT- Nuzvid Campus, Krishna District, Andhra Pradesh-521202

Mail: pro@rguktn.ac.in, apro@rguktn.ac.in Mobile: 7382219873, 7989842715


Date: 28.04.2019

RGUKT, APIIIT, Nuzvid.

## ప్రెస్ నోట్

నేషనల్ అకడమిక్ డిపాజిటరీ (NAD) అనేది విద్యాపరమైన అవార్డులు, డిప్లొమాలు, డిగ్రీలు, మార్క్ షీట్లు వంటి వాటిని భద్రపరిచే ఆన్లైన్ స్టోర్ హౌస్. విద్యా సంస్థలో నకిలీ మరియు నకిలీ పేపర్ సర్టిఫికేట్లను సమర్థవంతంగా నిరోదించడానికి, అన్ని రకాల అకడమిక్ అవార్డుల ధృవీకరణ, సమర్థవంతమైన మరియు పారదర్శక పరిపాలనకు ఈ NADతో భాగస్వామ్యం అవసరమవుతుంది. ఈ దృష్ట్యా NSDL –Hyderabad, అసిస్టెంట్ మేనేజర్ అయిన సంతోష్ రెడ్డి గారితో ఈరోజు ఉదయం 11 గంటలకు ట్రిపుల్ ఐటీ నూజివీడు మరియు శ్రీకాకుళం ప్రాంగణాలు MOU కుదుర్చు కున్నాయి. ఈ సమావేశం ట్రిపుల్ ఐటీ నూజివీడు ప్రాంగణంలోని ఐ-3 పరిపాలనా భవనంలోని కాన్ఫరెన్స్ హాల్'లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.జి.యు.కె.టి. ఉపకులపతి, ఆచార్య వి. రామచంద్రరాజు గారు, ట్రిపుల్ ఐటీ నూజివీడు నిర్దేశకులు ఆచార్య డి.రామచంద్రరావు గారు, ఇరు ప్రాంగణాల (ట్రిపుల్ ఐటీ నూజివీడు& శ్రీకాకుళం) పరిపాలనాధికారులు, విద్యా విషయక ప్రాచార్యులు (డీన్'లు), పరీక్షల నిర్వాహణాధికారులు, ఫైనాన్స్ ఆఫీసర్లు పాల్గొన్నారు.